

బతుకమ్మకుంటలో పూడికతీత పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి

## పూడికతీత పనులు సక్రమంగా నిర్వహించాలి

అంబర్‌పేట, మే 12 : బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో పూడిక తీత పనులను సక్రమంగా నిర్వహించాలని డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి అన్నారు. బతుకమ్మకుంటలో వరద నీటి నాలాలో చేపట్టిన పూడికతీత పనులను సోమవారం ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాబోయే వానాకాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురికాకుండా పూడికతీతను సరిగా చేపట్టాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, బీఆర్‌ఎస్ నాయకులు జె.బాలరాజు, మిర్యాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

### ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులకు ఆదేశాలు



జీహెచ్ఎంసీ అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, మే 12: నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులు జాప్యం చేయకుండా శరవేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని అంబర్‌పేట, గోల్నాక, బాగ్‌అంబర్‌పేట, నల్లకుంట, కాచిగూడ తదితర డివిజన్లలోని పలు ప్రాంతాల్లో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన సూచించారు. ప్రధాన, అంతర్గత రహదారుల అభివృద్ధి, డివైడర్ల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి తదితర పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన అధికారులకు తెలిపారు. దీంతో పాటు కొత్తగా పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అన్నారు. నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ డీఈ ప్రశాంత్, ఏఈ నిఖిత, వర్క్ ఇన్‌స్పెక్టర్లు రవి, దుర్గ, నరేందర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు



న్యూపటేల్‌నగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, మే 12: అంబర్ పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో స్థానికులను వేధిస్తున్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. డివిజన్‌లోని పటేల్‌నగర్‌లో డ్రైనేజీ సమస్యతో నిత్యం ఇబ్బందులు పడుతున్నామన్న స్థానికుల ఫిర్యాదు మేరకు సోమవారం ఆయన పటేల్‌నగర్‌లో పర్యటించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి డ్రైనేజీమ్యాన్ హోల్‌లో పేరుకుపోయిన వ్య ర్థాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ...డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం కొత్త పైప్ లైన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, బీఆర్‌ఎస్ నాయకులు జాఫర్, ధరమ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్‌తో స్నేహం .. ప్రమాదకరం

హిమాయత్‌నగర్,మే 12: ట్రంప్‌తో స్నేహం భారత్‌కు అత్యంత ప్రమాదకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీ.ఎస్.బోస్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. పాకిస్థాన్‌తో భారత్ చేస్తున్న ఉగ్రవాద నిర్మూలన యుద్ధం తన మధ్యవర్తిత్వంలో ముగిసినట్టుగా ట్రంప్ ప్రకటించుకోవటం భారతదేశానికి తలవంపుగా ఉందన్నారు. ట్రంప్ భారత దేశంతో మరీ ప్రత్యేకంగా మోదీతో స్నేహంగా ఉన్నట్లు నటిస్తూనే పాకిస్థాన్‌కు పూర్తి సహకారం అందిస్తున్నాడని అన్నారు. ఈ యుద్ధంతో నైనా మోదీ అర్థం చేసుకుంటే మంచిదని హితవు పలికారు. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని పాకిస్థాన్ ఆర్థిక ఇబ్బందులను తొలగించటానికి అమెరికా ప్రభావం కింద నడుస్తున్న ఐఎంఎఫ్ సంస్థ నుంచి లక్ష కోట్ల డాలర్లు అప్పు పాకిస్థాన్‌కు ఇప్పించడంలో ట్రంప్ భారత ప్రజలకు పూర్తిగా అర్థమైందన్నారు. యుద్ధం ఎవరితో వచ్చినా భారతీయులు కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా ఒకే మాట, ఒకే బాటగా ప్రభుత్వానికి అండగా నిలుస్తారని తెలియజేశారు.

## గాంధీ దవాఖానలో వాటర్‌ప్లాంట్ ప్రారంభం



తాగునీటి ప్లాంట్ ప్రారంభించిన సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి

బన్సీలాల్ పేట్, మే 12 : రోగులు, వారి సహాయకులు, సందర్శకుల తాగునీటి అవసరాల కోసం కొత్తగా 23 చోట్ల వాటర్‌ప్లాంట్‌లను ఏర్పాటు చేశామని గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్.రాజకుమారి అన్నారు. దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ రూ. 72 లక్షల వ్యయంతో సుజలం సురక్షిత తాగునీరు పేరుతో ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ యూనిట్లను నెలకొల్పింది. ఓపీ భవనం, క్యాజువాలిటీ ఎదురుగా, డైట్ భవనం, ఎంసీహెచ్ భవనం వద్ద నాలుగు పెద్ద ప్లాంట్లను సోమవారం సూపరింటెండెంట్ ప్రారంభించారు. అన్ని ఫ్లోర్లలో వాటర్ కూలర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా దాతలకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో దివీస్ ల్యాబ్ ప్రతినిధులు నాగేశ్, శ్రీనివాస్, ఆర్ఎంఓలు డాక్టర్ శేషాద్రి, సుధార్ సింగ్, రజిని, యోగేందర్, నవీన్, సుధీర్, సరిత, మీనాక్షి, కల్యాణ్ చక్రవర్తి, నజీం, సీఎంఓ రాజు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి సెల్యూట్

### వీర జవాన్ మురళీనాయక్‌కు ఘన నివాళి





వీర మరణం పొందిన మురళీనాయక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నల్లకుంట సిటిజన్ అసోసియేషన్ సభ్యులు

అంబర్ పేట, మే 12 : భారత సైన్యానికి సెల్యూట్ చెప్తూ, అమరులైన భారత వీర జవాన్ మురళీనాయక్‌కు నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ సోమవారం నివాళులర్పించారు. స్థానిక క్షత్రియ టవర్స్‌లో ఆపరేషన్ సిదూర్ సందర్భంగా సంఘీభావ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఇరిగేషన్ ఆఫీసర్ భవానిశంకర్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొని కాశ్మీర్‌లో వీర మరణం పొందిన సత్యసాయి జిల్లాకు చెందిన అగ్నివీర్ మురళీనాయక్ నిజమైన వీరుడని అన్నారు. పహ ల్గాం ఉగ్రదాడికి కారణమైన ఉగ్రవాదులపై భారత సైన్య వీరోచిత పోరాటం చేసిందని తెలిపారు. సామాజిక సేవకులు రాజీవ్ పర్యావరణవేత్త డాక్టర్ జయసూర్య, ఎన్ సీపీ అధ్యక్షుడు వి.మోహన్‌రావు, ఎన్సీపీ ప్రధాన కార్యదర్శి మోహన్ నాయుడు, ఎన్సీపీ నాయకులు శ్రీనివాసరావు, వీరయ్య, రమణ, సురేశ్, కిరణ్, ప్రశాంత్, నరసింహమూర్తి, రమేశ్,సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సైనికులు క్షేమంగా ఉండాలని..

కాచిగూడ : రాజకీయాలకతీతంగా భారత సైనికుల కు ప్రజలు మనోధైర్యం ఇవ్వాలని కార్పొరేటర్ ఉమాయాదవ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం సైనికులు, వారి కుటుంబ సభ్యులు క్షేమంగా ఉండాలని కోరుతూ కాచిగూడ శ్యామ్‌బాబామందిర్‌లోని వీరాంజనేయస్వామికి పూ జలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, షేర్ సాగర్, హజారిబాబు, అరవింద్, రాందేవ్ అగర్వాల్, వా సు, భీమ్రాజ్, సంతోష్, లక్ష్మణ్, నర్సింగ్ రావు, లావణ్య, రాజ్‌కు మార్, రవి యాదవ్, కిషోర్, కపిల్, రాము, వెంకటేశ్, లక్ష్మణ్‌యాదవ్, మురళి పాల్గొన్నారు.




కాచిగూడ శ్యాంబాబా మందిర్‌లో పూజలు చేస్తున్న కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్

## పోస్టర్ ఆవిష్కరణ




పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

మెహిదీపట్నం, మే 12: కార్మికుల మెడకు ఉరితాడు లాంటి నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ మాజీ కార్యదర్శి జి.విఠల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం టోలిచౌకి ఆటో స్టాండ్ వద్ద పోస్టర్ విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మోటార్ వాహన చట్టం 2019ని సమరించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆటో క్యాబ్ డ్రైవర్లకు నెలకు రూ.4,500 ఇవ్వాలని, ఓలా, ఊబర్, రాపిడో స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సహకారి యాపును వెంటనే అమలు చేయాలన్నా రు. దానిలో గూడ్స్ రవాణాను కూడా కలపాలని, కార్మికులకు ఉపయోగపడే విధంగా మోటార్ వాహన చట్టం 2019ని సవరించాలని, ప్రమాద బీమా ఆటో కార్మికులకు రూ. 10 లక్షలు ఇవ్వాలని, పెట్రోల్, డీజిల్ ధరలు, టోల్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల దోపిడీని అరికట్టి జాతీయ బ్యాంకుల ద్వారా చిన్న వాహన యజమానులకు రుణాలు ఇవ్వాలని అన్నారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికై మే 20న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రవాణా కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఆయన పిలుపు నిచ్చారు.

## వైద్యరంగంలో ఫోరెన్సిక్ విభాగం కీలకం




రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ రెడ్డి ని సన్మానించిన గాంధీ ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం వైద్యులు

బన్సీలాల్ పేట్ : గాంధీ మెడికల్ కళాశాలలోని ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగంలో సోమవారం నాలుగవ జాతీయ ఫోరెన్సిక్ మెడిసిన్ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. ఇందిర, గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి హాజరయ్యారు. ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగంలో పదవీ విరమణ చేసిన రిటైర్డ్ సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ దామోదర్ ను సన్మానించారు. గాంధీ దవాఖాన ఫోరెన్సిక్ మెడిసిన్ హెచ్ఓడీ డాక్టర్ కృపాల్ సింగ్‌మాట్లాడుతూ.. 2002 లో లక్నోలో జరిగిన భారతీయ ఫోరెన్సిక్ అకాడమీ తీర్మానం ప్రకారం నాలుగేళ్లుగా ప్రతి మే 12 న జాతీయ ఫోరెన్సిక్ మెడిసిన్ దినం నిర్వహిస్తున్నామన్నారు. వైద్య రంగంలోని న్యాయ, చట్టంలో వైద్య పరిజ్ఞానాన్ని వినియోగించే ఫోరెన్సిక్ మెడిసిన్ కీలకమైనది అన్నారు. మెడికో, లీగల్ కేసుల్లో వ్యక్తి మరణానికి కారణంచెప్పగలిగే ఏకైక విభాగం తమదేనని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ బి. శేషాద్రి, ఫోరెన్సిక్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ లు డాక్టర్ వసంత్ నాయక్, డాక్టర్ వెంకట నాగరాజు, సహాయ ప్రొఫెరర్లు సూరజ్, లక్ష్మీకాంత్ రెడ్డి, సందీప్, నాగేంద్ర బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖరీఫ్‌కు రైతులు సన్నద్ధం కావాలి

### విశ్వవిద్యాలయం శాస్త్రవేత పవన్ చంద్రారెడ్డి



వ్యవసాయం సాగు పోస్టర్‌ను విడుదల చేస్తున్న శాస్త్రవేతలు, నాయకులు

శంషాబాద్ రూరల్, మే 12 : ఖరీఫ్ సీజన్ సాగుకోసం రైతులు సన్నద్ధం కావాలని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం నేల ఆరోగ్య యాజమాన్య సంస్థ ప్రధాన శాస్త్రవేత పవన్ చంద్రారెడ్డి సూచించారు. సోమవారం శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేతలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత పవన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సాగుకోసం రైతులు సన్నద్ధం కావాలని సూచించారు. ముఖ్యంగా వాతావరణ ఆధారిత సలహాలు సూచనాలు, భూసార పరీక్షలు నిర్వహించి వాటి ఆధారంగా పంటలు సాగు చేయాలన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని వివరించారు. పంటల మార్పిడితో అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందన్నారు. యూరియ వాడకం తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్వేత,మండల పశువైద్యాధికారి శేఖర్, మార్కెట్ కమిటీ డైరక్టర్ శ్రీకాంత్ గౌడ్, సహకార సంఘం డైరక్టర్ దేవేందర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, అభ్యుదయ రైతులు భాస్కర్‌గౌడ్, భోజిరెడ్డి, పాండురంగారెడ్డి,నర్సింహారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి రాఘవేందర్, పలువురు విశ్వవిద్యాలయం శాస్త్రవేతలు, రైతులు పాల్గొన్నారు.

### అగ్నిప్రమాదాలపై అవగాహన

బేగంపేట్ : అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉండాలని మ హంకాళి ఏసీపీ సైదయ్య సూచించారు. అగ్నిమాపక సిబ్బంది సమన్వయంతో సికింద్రాబాద్‌లోని పీజీ రోడ్డు ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం హాల్లో లష్కర్‌లోని దుకాణాల యజమానులకు అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా మైదానంలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు నివారణ అంశాలను ప్రత్యక్షంగా చూపిం చారు. కార్యక్రమంలో మహంకాళి ఏసీపీ పరిధిలోని మార్కెట్, మహంకాళి, రాంగోపాల్‌పేట్ ఇన్‌స్పెక్టర్లు రాంచందర్, పరశురాం పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి



నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సింగరేణి ఎండీ బలరాం

అంబర్‌పేట, కాచిగూడ మే 12: యువత వ్యక్తిత్వ నైపుణ్య వికాసాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ అన్నా రు. అంబర్‌పేట్‌లో సిమ్‌సన్ ఫార్మా లిమిటెడ్, నోబెల్ ఎడ్యుకేషన్ ఎంపవర్‌మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో యువతకు ఉచిత నైపుణ్య ఉద్యోగ కల్పన కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బలరామ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువ త వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకున్నప్పుడే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. సిమ్సన్ ఫార్మా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. పి. సత్యనారాయణరావు మాట్లాడుతూ.. యువత కోసం ఉచిత వ్యక్తిత్వ వికాస ఉపాధి కేంద్రాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ బధిరుల బాలుర ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం : ప్రిన్సిపాల్ నాగలక్ష్మి



నాగలక్ష్మి , ప్రిన్సిపాల్

మలక్‌పేట, మే 12: మలక్ పేట నల్గొండ చౌరస్తాలోని దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఆవరణలోని ప్రభుత్వ బధిరుల బాలుర ఆశ్రమ పాఠశాలలో 2025–2026 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రిన్సిపాల్ కే. నాగలక్ష్మి తెలిపారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పాఠశాలలో ఒకటి నుంచి 10వ తరగతి వరకు అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి విద్యార్థులు ఈ పాఠశాలలో అడ్మిషన్లు పొందవచ్చునని, పాఠశాలలో అడ్మిషన్లు పొందగోరే విద్యార్థులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, టీసీ, మూడు పాస్ పోర్టు సైజ్ ఫొటోలు తీసుకొని రావాలని ఆమె సూచించారు.పాఠశాలలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు విద్యాబోధనతో పాటు ఉచిత భోజనం, హాస్టల్ వసతి, యూనిఫామ్ లు, కాస్మెటిక్ చార్జీలు ఇవ్వబడతాయని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థికి కాస్మెటిక్స్ చార్జీల కింద నెలకు రూ. 250 ఇవ్వబడతాయని ఆమె తెలిపారు. పాఠశాల పని దినాల్లో (సెలవు రోజుల్లో కాకుండా) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అడ్మిషన్లు తీసుకోబడతాయని ఆమె తెలిపారు. ఇతర వివరాలకు 76749 33347, 9000 221 301 నంబర్లలో సంప్రదించాలని ఆమె సూచించారు.

### 2025లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత

2024– 2025 విద్యాసంవత్సరానికి గాను ఇటీవల ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పాఠశాలలోని 23 మంది విద్యార్థులకు గాను 15 మంది ఫస్ట్ క్లాస్‌లో, 8 మంది విద్యార్థులు సెకండ్ క్లాస్‌లో పాస్ అయ్యారని ఆమె తెలిపారు. జిల్లాలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత ను సాధించిన మొదటి పాఠశాలగా గుర్తింపు లభించిందని ఆమె పేర్కొన్నారు.

## ప్రాణాన్ని కాపాడే ఆయుధం హెల్మెట్

బేగంపేట్ : హెల్మెట్ ప్రాణాన్ని కాపా డే ఆయుధమని బేగంపేట టీటీఐ ఇన్‌స్పెక్టర్ నాగల అశోక్ అన్నారు. సోమవారం టీటీఐ సెంటర్‌లో వరుణ్ మోటా ర్ సిబ్బందికి ' రోడ్డు ప్రమాదాలు – నివారణ' పై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని సూచించారు. నిబంధనల ఉల్లంఘనతోనే ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని జరుగుతున్నదని గుర్తు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనా లు నడుపడం చట్టరీత్యా నేరమని, వాహ నం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వెనుక కూర్చున్న వ్యక్తి కూడా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం అతి ప్రమాదకరమని, వారి సందేహాలకు వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో 150 మంది సిబ్బంది, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజు, జనరల్ మేనేజర్ కృష్ణ కుమార్, సేల్స్ మేనేజర్ సుమంత్, అకౌం ట్స్ శ్రీనివాస్ బాబు పాల్గొన్నారు.



ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రాన్ని అందజేస్తున్న నేతలు

## పేదలకు డబుల్ బెడ్ రూంలు కేటాయించాలి

హిమాయత్‌నగర్,మే 12: నగరంలో మురికి వాడల్లో నివసిస్తున్న పేద దళితులకు ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్ పీఎస్) ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ నగర అధ్యక్షుడు ఆరుట్ల రాజ్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి జెర్రు పోతుల కుమార్ మాట్లాడుతూ.. పొట్ట కూటి కోసం నగరానికి వచ్చిన పేద దళితులు అద్దె ఇండ్లల్లో ఉండ లేక మురికి వాడల సమీపంలో గుడిసెలు, తాత్కాలిక షెడ్లు వేసుకుని నివాసం ఉంటున్న వారికి ఇండ్లు ఇవ్వాలని కోరారు. రాజీవ్ యువ వికాస్ పథకం కింద రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దళిత యువతకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

### సిబిల్ బాగుంటేనే.. రుణాలు ఇస్తామనడం సరికాదు

మైలార్‌దేవ్‌పల్లి, మే 12: రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ బాగుంటేనే రుణాలు ఇస్తామనడం సరైంది కాదని అత్తాపూర్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుప్పాల లక్ష్మణ్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులు స్వయం ఉపాధి కోసం ఎన్నో ఆశలు పెట్టుకుని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఇప్పుడు సిబిల్ స్కోర్ ఆధారంగానే రాయితీ రుణాలు ఇస్తామనడం సరైన పద్ధతి కాదన్నారు. దరఖాస్తు చేసుకున్న యువకు లందరికీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## గొప్ప మార్గదర్శకులు గౌతమ బుద్ధుడు

జీడిమెట్ల, మే 12 :మానవాళికి దిశానిర్దేశం చేసిన గొప్ప మార్గదర్శకులు గౌతమ బుద్ధుడు అని బీఆర్‌ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ సాయిబాబానగర్‌లోని 'నక్షిణ్ బుద్ధ విహార్' దేవాలయంలో నిర్వహించిన బుద్ధ జయంతి కార్యక్రమానికి బీఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోపంతో కాకుండా శాంతి, సహనంతో ప్రపంచాన్ని జయించవచ్చన్నారు. బాహ్య, శత్రువుల కంటే, మన అంతర్గత అహంకారాన్ని జయించడం గొప్ప విజయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బుద్ధ దేవాలయం కమిటీ అధ్యక్షులు యశ్వంత్ జోన్డేల్, ఉపాధ్యక్షులు భీమ్‌రావు కాండే, ప్రధాన కార్యదర్శి దిలీప్, జె.గౌతమ్, డబ్ల్యూ. దమ్మానం, కె. బాలాజీ, నాయకులు పెద్ద వెంకటస్వామి, గుబ్బల లక్ష్మీనారాయణ, కావలి రవి, వల్లీ భాయ్, జాంగీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.